## దరఖాస్తు చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 5: జిల్లాలోని పీవీటీజీ గిరిజన విద్యార్థులు ఉచిత నీట్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని గిరిజన గురుకులాల సమన్వయాధికారి గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో 50 మందికి చితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్ బైపీసీలో ఉత్తీర్ణులైన అర్హత కలిగిన పీవీటీజీ తెగకు చెందిన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఉట్నూర్ ఆర్సీవో కార్యాలయంలో, ఆసిఫాబాద్ పీవీటీజీ గురుకులంలో సంప్రదించాలని సూచించారు.

# కేసీఆర్ టిఫిన్

- నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- విద్యార్థులకు 'ముఖ్యమంత్రి అల్పాహారం'
- ప్రారంభించనున్న మంత్రి అల్లోల, ఎమ్మెల్యే రామన్న

ఆదిలాబాద్, అక్టోబరు 5 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరుస్తుండటంతో సర్కారు స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. పట్టణాలతో పాటు గ్రామాల్లోని వివిధ శాఖల పరిధిలో స్కూళ్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం, ఇంగ్లిష్ మీడియంలో బోధన, ఉపాధ్యాయుల నియామకం, పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. సర్కారు అందిస్తున్న సాయంతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యనందిస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలల పర్యవేక్షణకు కూడా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. అధికారులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన విద్యనందించేలా అవసరమైన సౌకర్యాలు కల్పిసుస్తన్నది. జిల్లాలో మన ఊరు, మనబడి పథకంలో భాగంగా మొదటి విడుతలో 236 పాఠశాలలను ఎంపిక చేసి కొత్త గదుల నిర్మాణంతో పాటు విద్యుత్, తాగునీటి సౌకర్యం, వంటగదులు, భోజనశాలలు, ప్రహరీలు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ లాంటి సౌకర్యాలను కల్పించారు. ఇప్పుడు అల్పాహార పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. ఇందులో రవ్వ ఉప్మా, పొంగల్, కేసరి, కిచిడితో పాటు ఇతర ఆహార పదార్థాలు ఉంటాయి.

### ఆదిలాబాద్ జిల్లాలో ..

ఆదిలాబాద్ జిల్లాలో 675 పాఠశాలల్లో 46851 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుండగా, ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా ప్రభు త్వ పాఠశాలల్లో స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న, కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరుకానున్నారు.

### నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 5: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం నుంచి ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా అల్పాహారం అందించనున్నారు. ఈపథకాన్ని నిర్మల్ జిల్లాలో రాష్ట్ర అటవీ పర్యావరణ, న్యాయ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించనున్నారు. దసరా సెలవుల నేపథ్యంలో పాఠశాలలకు శుక్రవారం నుంచి ప్రాంభించి, ఐదు రోజుల పాటు ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. సెలవుల అనంతరం ఈనెల 24వ తేదీ నుంచి నిరంతరంగా విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు. సోన్ మండల ప్రాథమిక పాఠశాలలో అల్పాహార పథకాన్ని నిర్మల్ జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, డీఈవో రవీందర్ రెడ్డితో కలిసి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రారంభించనున్నారు. ఇందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని ఎంపీపీఎస్ సుర్జాపూర్ హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో ఖానాపూర్ ఎమెల్యే రేఖా నాయక్ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పథకాన్ని ప్రారంభించనున్నారు. ముథోల్ నియోజకవర్గంలో దేగాంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అల్పాహారాన్ని ప్రారంభించనున్నారు. కాగా, 'ముఖ్యమంత్రి అల్పాహారం పథకం' ద్వారా జిల్లాలో 50,709 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందనుంది.

### నేడు అల్పాహార పథకం ప్రారంభం

సోన్, అక్టోబర్ 5: సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అమలు చేయనున్న అల్పాహార పథకం రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభిస్తారని పీఏసీఎస్ ఛైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మోహినొద్దీన్ తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అధికారులు హాజరవుతారని తెలిపారు.




WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**CHANGE OF NAME**

I, **SYED MASIR HAMDAN** (Old Name) R/o. H.No. 7-3-29/48/1, ZOHRANAGAR Colony Nirmal, hereby declare that I have changed my name as **MASIR HAMDAN** (New Name)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# స్వరాష్ట్రంలోనే బతుకమ్మకు ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్

ఉట్నూర్,అక్టోబర్ 5: స్వరాష్ట్రంలోనే బతుకమ్మ పండుగకు ప్రాధాన్యం పెరిగిందని, సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుకున్నామని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. స్థానిక రైతువేదికలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మను చేసుకున్నామని పేర్కొన్నారు. ఏటా ఆడబిడ్డలకు చీరలు అందిస్తున్నామని తెలిపారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, డీఆర్డీవో కిషన్, ఎంపీడీవో తిరుమల, వైస్ ఎంపీపీ బాలాజీ, కోఆప్షన్ రశీద్, పీఏసీఎస్ చైర్మన్ ఎస్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, నాయకులు మర్సకోల తిరుపతి, కాటం రమేశ్, ప్రభాకర్, ధరణి రాజేశ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చీరెలు అందజేస్తున్న ఎమ్మెల్సీ, జడ్పీ చైర్‌పర్సన్

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు అద్భు తం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 5: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మహిళలకు బతుకమ్మ చీరెలు, యువతకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించి వారి అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, డీఆర్డీవో కిషన్, ఎంపీపీ పోటే శోభాబాయి, పీఏసీఎస్ చైర్మన్ మారుతీపటేల్‌డోంగ్రే, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, ఎంపీడీవో పుష్పలత, బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, సర్పంచ్‌లు కోరెంగా గాంధారి, విజయ, రాథోడ్ సేవంతరోహిదాస్, రాంచందర్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, ఎంపీటీసీలు ఆశాబాయి, కోవ రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయినాథ్, కనక హనుంత్‌రావ్, కోరెంగా సుంగుపటేల్, సుంకట్‌రావ్, రాంనివాస్, రోహిదాస్, తదితరులున్నారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అంగన్‌వాడీలు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఇంద్రవెల్లి, అక్టోబర్5: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యంలు పరిష్కరించడానికి సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అంబేద్కర్ చౌక్‌లో కేసీఆర్ చిత్రపటానికి పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే, ఇంద్రవెల్లి సర్పంచ్ కోరెంగా గాంధారి అంగన్‌వాడీలతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేందకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదన్నారు. నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సక్కు

నార్నూర్,అక్టోబర్5: ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 57 గిరిజన గ్రామాలకు ఎస్డీఎఫ్ నిధులతో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.60.40 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం హైదరాబాద్‌లో మ ర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇందులో నార్నూర్ మండలం మాన్కాపూర్ నుంచి మహాగావ్ ఆర్ అండ్‌బీ రోడ్డు రూ.1.40 కోట్లు, చిత్తగూడ నుంచి అర్‌అండ్‌బీ రోడ్డు రూ.70 లక్షలు, మాన్కాపూర్ నుంచి నాగల్‌కొండ రూ.2.80 కోట్లు, బెతల్‌గూడ, సోనాపూర్ నుంచి అర్‌అండ్‌బీ రోడ్డు రూ.1.5 కోట్లు, గాదిగూడ మండలం చిత్రుగూడ నుంచి అర్‌అండ్‌బీ రోడ్డు రూ.70 లక్షలు, దాబా(బీ)నుంచి పూనాగూడకు రూ.1.75 కోట్లు, మెడిగూడ నుంచి కౌటలకు రూ.70 లక్షలు,రూప్పాపూర్ నుంచి ఎస్సీగూడకు రూ.70 లక్షలు గిరిజన సంక్షేమశాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు వెల్లడించారు. త్వరలోనే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధాన రహదారి కష్టాలు తీరనుండడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

# ప్రజల అభ్యున్నతికి కలిసి పనిచేద్దాం

- ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్
- స్థాయీ సంఘాల సమావేశం

ఎదులాపురం, అక్టోబర్ 5: ప్రజల అభ్యున్నతికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేద్దామని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. గురువారం జడ్పీ కార్యాలయంలో స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ మాట్లాడుతూ.. గత సమావేశంలో వివిధ సమస్యల పరిష్కారం అయిన, కాని వాటిపై చర్చించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం పాటుపడుతున్నారని గుర్తుచేశారు. కొత్త పనులు ప్రారంభం, కొనసాగుతున్న పనులు తదితర విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో గణపతి, తాంసి జడ్పీటీలు తాటిపె ల్లి రాజు, పుష్పలత, సుధాకర్, గణేశ్ రెడ్డి, మల్లెపూల నర్సయ్య, కోఆప్షన్ సభ్యులు. హైమద్, సలాంలు, జిల్లా అధికారులు మహవీ ర్, పద్మభూషణ్‌రాజు, ఏడీఆర్డీఏ రవీందర్ రాథోడ్, రాజలింగం, వెంకటేశ్వర్లు, నర్సయ్య, భీంపూర్, ఆర్‌డబ్ల్యూ ఎస్ఈ వెంకటేశ్వర్లు సునీతా కుమారి, మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, నరేందర్ రాథోడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సూపరింటెండెంట్ కృష్ణవేణి, తదితరులున్నారు.


సమావేశంలో జడ్పీ చైర్మన్, సభ్యులు

### 1050 సంఘాలకు రూ.64.87 కోట్ల రుణాలు మంజూరు

జిల్లా గ్రామీణాఅభివృద్ధి శాఖ ద్వారా జిల్లాలో 557 గ్రామ సంఘాలు, మహిళా సంఘాల 10742 స్వయం సహాయక సంఘాలలో 1.16,258 సభ్యులతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరానికి 7842 సంఘాలకు రూ.228.45కోట్ల లక్ష్యానికి ఆగస్టు వకు 1050 సంఘాలకు రూ.64.87కోట్ల రూణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీనిధి కింద 17 మండలాలకు రూ.45.17 కోట్ల లక్ష్యం ఉండగా, ఆగస్టు వరకు రూ.8.20 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.